


# జానపద నవలా సామ్రాట్ దాసరి సుబ్రహ్మణ్యం కథలు



**Dasari Subrahmanyam works - Publication**

## *Appeal*

Dear Friends :

I am in the process of collecting all stories of Sri Dasari Subrahmanyam garu - to the extent possible - with an optimistic view of getting them printed in a book form with the financial assistance of like minded friends. So far collected 34 stories. Efforts are on hand to locate another story published in VAANI (22-09-1984) also.

Apart from the Anthology of Short Stories, it is now contemplated to publish *'Agnimaala'* (Jaanapada Navala) serialized in Yuva - Telugu Monthly during Jan - Nov, 1975 and his 13th Janapada Navala *'Mrutyuloya'* published in Bommarillu (Sept, 1971 - Nov, 1974) also, depending upon availability of adequate Funds.

It is proposed to release the book(s) on 27th January, 2011 (first anniversary of Sri Dasari) at Hyderabad.

*The Project, with very high budget, is so designed to involve all the admirer's of Sri Dasari garu.*

Those who are interested may contribute a minimum of Rs.1000/- but not exceeding Rs.9999/- each enabling others to participate in the Project. Cheques/DD's to be made in favour of 'VAHINI BOOK TRUST' payable at 'HYDERABAD' and sent to :

VAHINI BOOK TRUST
1-9-286/2/P ; VIDYANAGAR
HYDERABAD - 500 044

You may please inform the Project details to like minded people also.

with best wishes

# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | రసికరాజ తగువారము కామా? | వసుంధర | ... | రు. 72-00 | రు. 60-00 |
| 2. | నేనూ-చీకటి (నవల) | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 3. | కాశీభట్ల వేణుగోపాల్ కథలు | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 50-00 | రు. 40-00 |
| 4. | కథామహల్ - 2001 | 20 మంది రచయితలు | ... | రు. 80-00 | రు. 70-00 |
| 5. | బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు | కవన శర్మ | ... | రు. 75-00 | రు. 60-00 |
| 6. | కథామహల్ - 2002 | 38 మంది రచయితలు | ... | రు. 116-00 | రు. 95-00 |
| 7. | 'రచన' కార్టూన్లు | 79 మంది కార్టూనిస్టులు | ... | రు. 40-00 | రు. 30-00 |
| 8. | దిగంతం *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 9. | మంచుపూవు *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 10. | చిరునవ్వు వెల ఎంత? *(హాస్య కథలు)* | వసుంధర | ... | రు. 150-00 | రు. 130-00 |
| 11. | గణిత విశారద *(చిన్నపిల్లల నవల)* | అవసరాల రామకృష్ణారావు | ... | రు. 40-00 | రు. 30-00 |
| 12. | హంసగీతం *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | ... | రు. 100-00 | రు. 80-00 |
| 13. | ఈతరం స్త్రీ *(నవల)* | అర్నాద్ | ... | రు. 80-00 | రు. 70-00 |
| 14. | కథావాహిని - 2003 | 32 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 15. | తపన *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 60-00 | రు. 50-00 |
| 16. | శ్రీరాముని దయచేతను.. *(నవల)* | వసుంధర | ... | రు. 100-00 | రు. 80-00 |
| 17. | కథావాహిని - 2004 | 34 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 18. | పసిడి మనసులు | జి. జానకీశాస్త్రి | ... | రు. 50-00 | రు. 40-00 |
| 19. | వెన్నెల కురిసిన రాత్రి | అక్కినపల్లి సుబ్బారావు | ... | రు. 80-00 | రు. 70-00 |
| 20. | కథ కంచికి.... | ఎం.ఎస్. ప్రకాశరావు | ... | రు. 50-00 | రు. 40-00 |
| 21. | కలకాలం నిలిచేది | తటవర్తి రామచంద్రరావు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 22. | కథావాహిని - 2005 | 30 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 23. | అర్ధానుస్వారం | ఎన్. తారక రామారావు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 24. | 'రచన' అనువాద కథలు | 30 మంది రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 25. | 'రచన' అనువాద నవలలు | ముగ్గురు రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 26. | సాలెగూడు www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 50-00 | రు. 40-00 |
| 27. | కథావాహిని - 2006 | 27 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 28. | కథాప్రహేళిక కథలు | వివిన మూర్తి | ... | రు. 100-00 | రు. 80-00 |
| 29. | ఔనా...! | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 80-00 | రు. 70-00 |
| 30. | చంద్ర కార్టూన్లు | చంద్ర | ... | రు. 120-00 | రు. 100-00 |
| 31. | విలువల వెల ఎంత? | ఎలక్ట్రాన్ | ... | రు. 150-00 | రు. 130-00 |
| 32. | ఐసిసియు (నవల) | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 33. | ఘోష | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 50-00 | రు. 40-00 |
| 34. | శంఖారావం | తురగా జయశ్యామల | ... | రు. 80-00 | రు. 70-00 |
| 35. | తెలుగు నాటక సాహిత్య-హాస్యరస పోషణ | ఎన్. తారక రామారావు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 36. | బై...బై... పొలోనియా! (నవల) | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 130-00 | రు. 110-00 |
| 37. | కథావాహిని - 2007 | 26 మంది రచయితలు | ... | రు. 130-00 | రు. 110-00 |
| 38. | సైన్సు నడిచిన బాట *(విజ్ఞాన వ్యాసావళి)* | కవన శర్మ | ... | రు. 50-00 | రు. 40-00 |
| 39. | కథావాహిని - 2008 | 24 మంది రచయితలు | ... | రు. 130-00 | రు. 110-00 |
| 40. | అందేవ్ కథలు | అందే గోపాలకృష్ణమూర్తి | ... | రు. 150-00 | రు. 130-00 |
| 41. | శ్రీసుభా కథలు | శ్రీసుభా | ... | రు. 150-00 | రు. 130-00 |
| 42. | కథావాహిని - 2009 | 36 మంది రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 43. | మా కుటుంబం *(హాస్యరచనా తోరణం)* | కవనశర్మ | ... | రు. 150-00 | రు. 130-00 |
| 44. | కోతి రాతలు *(ఇకిలింపుల హాస్య కదంబం)* | కవనశర్మ | ... | రు. 50-00 | రు. 40-00 |
| 42. | కథావాహిని - 2010 | 28 మంది రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిస్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P.** పద్ధతి లేదు. DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad".

వాహిని బుక్ ట్రస్ట్

1.9.286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044

సంపుటి:10

సంచిక :8

నవంబరు : 2010

216

పేజీలు : 100

వెల :

₹ 25/-


# రచన ఇంటింటిపత్రిక

ముఖచిత్రం : **దివ్వెల దీపావళి** ముఖచిత్రం : **చంద్ర**


చిరునామా : 1-9-286/2/P ; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర) ; హైదరాబాద్ - 500 044.
ఫోన్ :(ఆ): 040 - 2707 1500 :: (ఇ): 040 - 2707 7599

*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com ; www.rachana.net*



**సంపాదకీయం..... 5**

## కథలు

పార్టీ మనిషా? కాదా?
- తాడికొండ కె. శివకుమారశర్మ 29

**దీపావళి కథల పోటీ ఫలితాలు** 33

గంధపు చెక్కలు
- శిరంశెట్టి కాంతారావు 35

బంగారు పిచ్చిక - సత్యాజీ 43

ఈ తాళి చాలు
- చెన్నా రామమూర్తి 48

కథాపీఠం కథ : ఎండమావులు
- తాడిగిరి పోతరాజు 51

కథాపీఠం కథ : నిరక్షర జ్యోతి
- ఆచంట హైమవతి 63

కథాపీఠం కథ : శిక్ష
- ఎం.వి.వి. సత్యనారాయణ 72

స్నూపి
- గంధం యాజ్ఞవల్క్యశర్మ 75

మనిషి లోపల
- వి. రామలక్ష్మి 84

## శీర్షికలు

ఉత్తరరచన 6

పజిలింగ్ పజిల్ – 216
నిర్వహణ : సుధామ 8

సాహితీ వైద్యం – వసుంధర 84

## సీరియల్ రచనలు

ఉల్లాసంగా....ఉత్సాహంగా....
- వసుంధర 12

ఆకాశవాణిలో నా అనుభవాలు
- డి. వెంకట్రామయ్య 91

మన ప్రాచీన సాహిత్యం - చరిత్ర
- కవనశర్మ & సత్యశారద 93

అమెరి 'కాకమ్మ' కబుర్లు
- వంగూరి చిట్టెన్ రాజు 96

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు


**వచ్చే సంచిక కథకులు .....**

**అర్నాద్ : డా. ఎ సుబ్బారావు : పులిగడ్డ విశ్వనాథరావు : ఎలక్ట్రాన్ తదితరులు**


The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika.
All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**
కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**మార్కెటింగ్**
**పచిపాల మార్కెటింగ్**
3-6-136/6, స్ట్రీట్ నెం. 17
హిమయత్ నగర్
హైదరాబాద్-29
ఫోన్ : 040 - 40077558
మొబైల్ : 9848630702
*సంపాదకుడు*
**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**
*అసోసియేట్ ఎడిటర్*
'హంసలేఖ'

*The Only Magazine Administered by Writers*

**బా**రసాలనాడు పిల్లలకు పేర్లు పెట్టే సందర్భంలో భార్యా భర్తల్లో ఎవరు ఒత్తిడి తేవడంలో బలవంతులైతే వారి మాట నెగ్గుతుంది. ఈ బలం అన్నది కాలమాన పరిస్థితులను బట్టి అటూ ఇటూ అవుతుండడం సహజం. పిల్లలు పెద్దయిన తరువాత తల్లిదండ్రులు (ఫలాని పేరు పెట్టాల్సిందేనన్న తమ పెద్దలు గతించిన తర్వాత) పిల్లలకు తమ కిష్టమైన పేర్లు పెట్టడమో లేదా ఉన్నదాన్నే మార్పు చేయడమో మనం చూస్తూనే ఉంటాం. కండొకచో పిల్లలే తమ పేర్లు మార్చుకొంటూ ఉంటారు. అవును గదా!?!

మరలాంటప్పుడు ప్రాణంలేని వాటికి పేర్లు మార్పు చేస్తుంటే ఎందుకంత రగడో సామాన్యుడికి అర్థం కాదు. అయినా అది నా స్వంతం కాదుగదా అనే నిర్లిప్తత కూడా సహజం! కానీ అందరు సామాన్యులూ అలా నిర్లిప్తంగా ఉండక నిరసన వ్యక్తం చేస్తుంటారు. మనిషికి మరుపన్నది ఓ గొప్ప వరం. ఈ బలహీ నతనే బలవంతులు వజ్రాయుధంగా చేసుకుని తమ పబ్బం గడుపు కుంటుంటారు ఇలాంటి విషయాల్లో. ఈ మరుపు మత్తును కలిగించ డానికి మరో వివాదాన్నో, విపత్తునో సృష్టిండం వారి చేతిలోని పనేగా!

రవీంద్రభారతికి, లాల్ బహదూర్ స్టేడియంకి ఆ పేర్లు పెట్టి నప్పుడూ ఇలాంటి నిరసనలే తలెత్తేయి. ఆడిటోరియంకి తెలుగు వారైన బళ్లారి రాఘవ, సిద్ధేంద్రయోగి, గురజాడ పేర్లలో ఏదో ఒకటి పెట్టగూడదాని. అలాగే క్రీడాస్థలికి కోడి రామమూర్తి పేరు పెట్టగూడదానీనూ! తెలుగు నేల మీద ప్రసిద్ధులైన వారి పేర్లు ఆయా కట్టడాలకు పెడితే సముచితంగా ఉంటుందనే తప్ప విశ్వవిఖ్యాతి గాంచిన ఆ మహానుభావుల పట్ల నిరాసక్తత వల్ల గాదన్నది సత్యం!

ఉన్న పేర్లకు ఇష్టమైన వారి పేర్లు ముందు తగిలించడానికి చాలా చాలా అవకాశాలున్నాయి. అందులో కొన్ని చూదాం.

టాంక్‌బండ్, చార్మినార్, గోల్కొండ, జంతర్ మంతర్, కుతుబ్ మీనార్, తాజ్‌మహల్, ఎర్రకోట

తిరుమల, మధుర, వారణాసి, గయ, కంచి, శబరిమల, సింహాచలం, అన్నవరం

నాగార్జున సాగర్, భాక్రానంగల్, ఆల్మట్టి, ప్రకాశం బేరేజి

అరకు, హైదరాబాదు, అమరావతి, అజంతా, అలహాబాద్

హిమాలయాలు, వింధ్య పర్వతాలు, అరావళీ పర్వతాలు

బే ఆఫ్ బెంగాల్, అరేబియా మహాసముద్రం, హిందూ మహాసముద్రం

గంగ, యమున, జమున, గోదావరి, కృష్ణ, కావేరి, నాగావళి

ఆకాశవాణి, దూరదర్శన్

దీపావళి, దసరా, హోలీ, వినాయకచవితి, సంక్రాంతి

......ఇలా ఒకటేమిటి ఎన్నో ఎన్నెన్నో... ఎన్ని వేల పేర్లయినా చెప్పుకుంటూ పోవచ్చును. చివరాఖరికి ఇండియాకు కూడా 'ప్రిఫిక్స్' పెట్టొచ్చేమో!?!?

ఇన్ని చేసినా మరొకరు బలం పుంజుకుంటే మళ్లీ 'ప్రిఫిక్స్'లన్నీ మారిపోవచ్చు కూడా!

వీటి మానాన వీటిని వదిలేసి, బలంగలవారు నిజాయితీగా (అది భూతద్దం వేసి వెదికినా కనపడదంటారా – అది వేరే విషయం – పోనీ ఊహించుకుందాం కొంచెంసేపు) ఉన్నవాటికి ముందు పేర్లు తగిలించాలనుకుంటే నగరాల్లో ఉండే చెత్త కుండీ నెంబర్ల ముందు తగిలిస్తేనన్నా అవి ఎప్పటికప్పుడు ఖాళీ చేయబడుతూ, శుభ్రతతో కళకళలాడుతూ ఉంటాయేమో! సగటు సామాన్య ప్రజలందరూ కొంచెం ఆరోగ్యాలు బాగుచేసుకోగలుగు తారేమో!!!

ఏదో ఒకనాడు "పుల్లయ్య దీపావళి ప్రత్యేక సంచిక" అని పత్రికల వాళ్లు ప్రచురించాల్సి వచ్చే పరిస్థితీ రాక తప్పదేమో!

ఇదో సామాన్యుడి సణుగుడు. అంతే!

మా పాఠకులందరికీ, ఈసారికి, 'ప్రిఫిక్స్'లేని దీపావళి శుభాకాంక్షలు!

శాయి

**216**

**ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**

# ఉత్తరం రచన



సెప్టెంబర్ 'రచన' నాకు *25*వ తేదీన అందింది.

'జీవనహేల' కథ గురించి –

'లోకోభిన్న రుచిః', 'జిహ్వాకో రుచి – పుర్రెకో బుద్ధి' అన్నట్లుగా అన్ని కథలూ అందరికీ నచ్చవు కదా!? అలాగే మీరు ఇరు వైపుల వారి అభిప్రాయాలు ప్రచురిస్తూ మీ సమానత్వాన్ని నిరూపించుకున్నారు.

ఈ సంచిక కీ.శే. గోపీచంద్‌గారి దివ్యస్మృతికి అంకితమివ్వడం ముదావహం. ఇదివరకు వీరి కథలు, రచనలు చదవని వారు ఇప్పుడిది చూసి చదవటానికి అవకాశం వుంది. చిన్న సవరణ – శకుంతలాదేవి జననం 1961 గా పడింది.

*– కె. రమణమ్మ (విశాఖపట్నం)*

*(మీ సవరణ సరైనదే! – అది అచ్చు తప్పు. గమనించేసరికి పత్రిక ముద్రణ జరిగిపోయింది. అది 1916 గా గమనించగలరు. – సంపాదకుడు)*

## పాత 'రచన'లు పొందే విధానం

**చా**లాకాలంగా కొత్తగా చేరుతున్న చందాదారులైతేనేమి, పాత పాఠకులైతేనేమి, పాత సంచికల కొరకు తరచుగా రాస్తున్నారు. ఇలా పాత సంచికలు అవసరమైన రచనాభిమానుల సౌకర్యార్థం మా దగ్గిర స్టాకు ఉన్నంతవరకూ చక్కగా బైండ్స్‌గా తయారు చేయించడం జరిగింది. ఆ వివరాలు :

| బైండ్ నెం | | సంచికలు | వెల | బరువు | పోస్టేజి | రిజిస్ట్రేషన్ |
|---|---|---|---|---|---|---|
| 12. | జన్మదిన ప్రతిష్ఠాత్మక సంచిక '99 | 5 | రు. 90/- | 750గ్రా | రు.23/- | రు. 17/- |
| 16. | ఏప్రిల్ '01 నుండి డిసెంబర్ '01 *(2001 జన్మదిన ప్రత్యేక సంచికతో సహా)* | 11 | రు. 190/- | 1250గ్రా | రు.38/- | రు. 17/- |
| 19. | జనవరి '04 - డిసెంబర్ '04 | 13 | రు. 260/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 20. | జనవరి '05 - డిసెంబర్ '05 | 12 | రు. 240/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 21. | జనవరి '06 - డిసెంబర్ '06 | 12 | రు. 240/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 22. | జనవరి '07 - డిసెంబర్ '07 | 12 | రు. 240/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 23. | జనవరి '08 - డిసెంబర్ '08(విడి సంచికలు) | 12 | రు. 240/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 24. | జనవరి '09 - డిసెంబర్ '09(విడి సంచికలు) | 12 | రు. 300/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |

పాత సంచికల బైండ్స్ ధరని అందులో ఉన్న సంచికలను బట్టి నిర్ణయించడం జరిగింది. ఇటీవల కాలంలో పోస్టలు రేట్లు అనూహ్యంగా పెరిగిన కారణంగా, బైండ్స్ ధరకు పోస్టలు చార్జీలు కలిపి పంపాల్సి ఉంటుంది. మూడు బైండ్స్‌కి తక్కువ కాకుండా తెప్పించుకునే వారికి రిజిస్ట్రేన్ ఖర్చులు 'రచన' భరిస్తుంది.

పాత సంచికలు కావలిసిన వారు ఆ బైండ్స్ ఖరీదును మనిఆర్డరు/డిమాండ్ డ్రాఫ్ట్ **(Drawn in favour of 'RACHANA' payable at 'HYDERABAD')** ద్వారా పంపితే తిరుగు టపాలో రిజిష్టర్ పోస్టు ద్వారా పంపగలము. ఈ అవకాశం కొద్దిగా ఉన్న స్టాకు అయిపోయేటంతవరకు మాత్రమేనని గమనించగలరు.

## నెల నెలా రెండు కథలకు, చెరో అర్థ వెయ్యిన్నూట పదహారు రూపాయలు బహుమతి!

*శ్రీ జనార్ధన మహర్షి తెలుగు చలనచిత్రరంగ రచయితగా అందరికీ సుపరిచితులు. 'వెన్నముద్దలు' రచయితగా సాహితీప్రియుల నాకట్టుకున్నారు. 'గుడి' (నవల), 'నాకు నేను రాసుకున్న ప్రేమలేఖ' (విలక్షణ రచన) – నేరుగా, పుస్తక రూపంలో ప్రచురించారు. ఆయన ప్రతీ నెలా 'రచన'లో ప్రచురింపబడే కథల (అనువాద కథ; కథాపీఠం కథలు మినహాయించి)లో రెండింటికి చెరో అర్థ వెయ్యిన్నూటపదహారు రూపాయల బహుమతి యివ్వ సంకల్పించారు. అక్టోబరు, 2010 'రచన'లో ప్రచురింపబడిన* – **'ఒదిగిన మహాసముద్రం' : ఆకెళ్ళ శివప్రసాద్ ; 'ఎర్రరాయి ఉంగరమ' : ఆర్. శ్రీనివాస్ –** *కథలను బహుమతికి అర్హమైనవిగా నిర్ణయించడం జరిగింది. బహుమతి పొందిన కథకులకి అభినందనలు!*

*బహుమతి ప్రదాత అందజేసిన చెక్కులను ఆయా కథకులకు పంపడం జరిగింది.* *– సంపాదకుడు*

అరుణ గ్రహంలో ఇదివరలో మానవ మనుగడ ఉందో లేదో గానీ నాలుగవ సహస్రాబ్దిలో మానవుడి మనుగడ సాధ్యమే అన్న ఆలోచనకు అపురూప కాల్పనిక రూపమే ఈ నవల!

యాభైయేళ్ల నవయవ్వన భూలోక యువకుడు హనీ కలల్లో కనబడి రా రమ్మని అరుణ భూముల అతిలోక సుందరి సయోనీ ఎందుకు వేధించింది? అక్కడికి చేరిన హనీ అంతర్గ్రహ పోరాటాల్లో ఎందుకు పావుగా మారాడు? అత్యాధునిక మారణ యంత్రాల, మంత్రతంత్రాల నడుమ హనీ తన రోబట్ యు-7776 సహకారంతో చేసిన సాహస కృత్యాల విన్యాసాలు అడుగడుగునా అచ్చెరువు కలిగిస్తాయి.

ఐసిసియు, బైబై పొలోనియా, ది ఎపిడమిక్ (hyd.virus) లాంటి మెడికల్ సైన్స్ ఫిక్షన్ సీరియల్ నవలల (ట్రయోలజీ) రచయిత డాక్టర్. చిత్తర్వు మధు రాసిన మరో మనోహర నవల ఇది! రచనా కాలం - 2009!!!

## సంక్రాంతి సంచికలో ప్రారంభం!

# కుజుడి కోసం.....!!!

## రచన : డాక్టర్. చిత్తర్వు మధు

# కుజుడిపై జీవం ఉండేదట!

## కుజ గర్భంలో కార్బొనేట్లే ఆధారమంటున్న శాస్త్రజ్ఞులు

**లండన్:** కుజుడి మీద జీవం ఉందా? లేదా? ఇప్పుడు లేదనుకుంటే.. గతంలో ఎప్పుడు ఉండేది. అసలు ఉండేదనడానికి ఆధారాలు ఏవీ? ఇదిగో ఉన్నాయంటున్నారు శాస్త్రజ్ఞులు. కుజగ్రహం మీద కోట్లాది ఏళ్ల క్రితం ప్రస్తుతం భూమ్మీది లాంటి పరిస్థితులు ఉండేవని ఒక అంచనాకు వారు వచ్చారు. భూమ్మీది జీవం స్థాయిలో ఉందో లేదో ఇంకా తెలియరాలేదు కానీ.. ఈ అరుణ గ్రహంపై కోట్లాది ఏళ్ల క్రితం జీవం విలసిల్లిందని మాత్రం అంతరిక్ష శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు. కుజగర్భంలో విస్తారంగా కార్బొనేట్ నిక్షేపాలను కనుగొనడమే ఇందుకు కారణం. కుజుడి ఉపరితలానికి 4 మైళ్ల లోతులో ఈ కార్బొనేట్లను వారు కనుగొన్నారు. ఇవి విస్తారంగా ఉండడంతో, ఈ స్థాయిలో నిక్షేపాలు ఏర్పడాలంటే, గ్రీన్‌హౌస్ వాయువులే కారణమని వారి అంచనా. అంటే ప్రస్తుతం అమిత చల్లగా, రక్తం గడ్డ కట్టేలా ఉన్న ఈ గ్రహాన్ని.. ఒకప్పుడు గ్రీన్‌హౌస్ వాయువులు జీవించేందుకు అవకాశం ఉండేలా వెచ్చగా ఉంచాయట. అరిజోనాలోని ప్లానెటరీ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన జోసెఫ్ మిచాల్‌స్కితో పాటు నాసాకు చెందిన పాల్ నైల్స్‌లు ఉపగ్రహం నుంచి కుజుడి గురించి అందిన సమాచారాన్ని విశ్లేషించారు. కుజగ్రహంలోని భారీ అగ్నిపర్వతం సైర్టిస్ మేజర్ అనే ప్రాంతానికి సంబంధించిన సమాచారాన్ని వీరు అధ్యయనం చేశారు. కుజగ్రహం ఉపరితలానికి నాలుగు మైళ్ల అడుగున ఉన్న ఈ కార్బొనేట్ నిక్షేపాలు.. ఉల్కాపాతం వలన, అగ్నిపర్వత విస్ఫోటం వల్ల ఉపరితలం నుంచి అంత లోతుకు వెళ్లిపోయాయని వారు తేల్చారు. సుమారు వందల కోట్ల ఏళ్ల క్రితం కుజ గ్రహం మనం ఊహించిన దానికంటే వేడిగా ఉన్నట్లు కూడా దీన్నిబట్టి ఈ శాస్త్రజ్ఞులు ఒక అంచనాకు వచ్చారు. అయితే, రక్తం గడ్డ కట్టించేంత చల్లగా ఉండే ఇప్పటి కుజ గ్రహానికి అప్పటి దానికీ పోలిక లేదని చెబుతున్నారు. ఉల్కాపాతాల వల్ల, అగ్నిపర్వతాల పేలుడు వల్ల జీవానికి ఊతమిచ్చిన పదార్థాలన్నీ కుజగర్భంలోకి వెళ్లిపోయి ఉంటాయి కాబట్టి అక్కడ పరిశోధించడమే మేలని వారి భావన. తాజా ఫలితాలతో కుజుడి మీది ఒకప్పటి కార్బన్ డై ఆక్సైడ్, ప్రస్తుతం ఏ రూపంలో ఆ గ్రహగర్భంలో ఉందో తెలుసుకునే అవకాశం లభించింది.

*(ఆంధ్రజ్యోతి : 12-10-2010)*

# పార్టీ మనిషా? కాదా?

**సుం**దరయ్యను ఎంతో కాలంగా ఎరిగిన వాళ్ళకు కూడా అతను చేసిన సరికొత్త పని విస్మయాన్ని కలిగించింది.

అతను అమెరికా వెళ్ళేటప్పటికి అతనికి రచనా వ్యాసంగంతో సంబంధం లేదు – పార్టీ పాంఫ్లెట్లని పంచడం రచనా వ్యాసంగం కాదు మరి! పోనీ, కావాలంటే మొదటిసారి అమెరికా వెళ్ళిన వాళ్ళలాగా యాత్రానుభవాలని, అక్కడి కార్ల గూర్చీ, ఎత్తైన బిల్డింగుల గూర్చీ, విశాలమైన రోడ్ల గూర్చీ రాయొచ్చు గదా! అలా కాక ఈ తిరుగుబాటేమిటి?

పైగా, సుందరయ్య సామాన్యమైన వ్యక్తా, ఏమిటి? వాళ్ళ నాన్న దేశంకోసమని ఉన్నదంతా దానం చెయ్యడమే కాక, ఆయన్ని ఉత్తేజపరిచిన దేశభక్తుని పేరుని – ఇంటిపేరుతో సహా – కొడుక్కు పెట్టినవాడు. చుట్టాలు వెర్రి ముదిరిందని అనుకున్నా, పెళ్ళాం తన ఖర్మ అని నుదురు కొట్టుకున్నా, నామకరణంనాడు చేయిస్తున్న బ్రాహ్మడితో సహా తల్లిదండ్రులు, అత్తమామలు, శాస్త్రప్రకారం కుదరదని మొత్తుకున్నా బియ్యపుళ్ళెంలో పుచ్చలపల్లి సుందరయ్య అని వ్యావహారిక నామాన్ని రాసి, స్కూల్లో వేసినప్పుడు ఇంటిపేరుతో సహా రావున పుచ్చలపల్లి సుందరయ్య అని నమోదు చేయించాడు.

అంతటితో ఆగక, అడ్డాలనించీ కూడా కొడుకుని 'సుందరయ్యగారూ!' అని సంబోధించేవాడు – ఆ మహానుభావుడి పేరుకు ఏమాత్రం గౌరవభంగాన్ని కలుగనీయకుండా.

తండ్రి అడుగుజాడల్లో సుందరయ్య నడవడానికి కలిగిన ముఖ్యమైన ఆటంకం – ఆయన చేసిన గొప్ప పనిని చెయ్యడానికి తగ్గ ఆస్తి అతనికి లేకపోవడం. ఉన్న ఆస్తినంతటినీ తండ్రే దానం చేసిన తరువాత కొడుక్కు అంత ఆస్తి ఎక్కణ్ణించీ వస్తుంది మరి? అది తప్పితే, చిన్నప్పటి నించీ తండ్రితోబాటు పార్టీ కార్యాలయాలకీ, సమావేశాలకీ తిరిగాడు కనుక పార్టీ ఉద్దేశాలనీ, ఆశయాలనీ బాగానే వంటబట్టించుకుని, తండ్రికి తగ్గ కొడుకనిపించుకున్నాడు.

తండ్రి పోయిన తరువాత కుటుంబం గడవడం కష్టమయితే ఎవరో ఇచ్చిన సలహా ననుసరించి కిరాణాకొట్టు పెట్టాడు. పార్టీ ఆశయాలకి స్వంత వ్యాపారం విరుద్ధం కదా! అందుకే, అది పెట్టడానికి ముందు అతను అంతరాత్మతో పెద్ద ఘర్షణ పడి, చివరకు ఓ పెద్దాయన్ను సంప్రదించాడు.

"పార్టీ సభ్యులు కూడా తిండి తినాల్సిందే కదరా!" అని ఆయన ఇచ్చిన సలహాని పాశుపతాస్త్రంగా స్వీకరించి, దానితో అంతరాత్మను ఓడించాడు.

పార్టీ సభ్యులకి ప్రత్యేకమైన రాయితీ ఇవ్వడంతో అతను కొట్టు పెట్టాడని విమర్శించిన వాళ్ళు కూడా అతని కొట్టుకే రావడం మొదలుపెట్టారు. అతని సామర్థ్యంవల్లా, శక్తివంచన లేని కృషివల్లా వ్యాపారం అభివృద్ధి చెంది, కిరాణాకొట్టు కాస్తా త్వరలోనే జనరల్ స్టోర్ అయింది.

అతన్ని ఒక కంట కనిపెట్టిన వాళ్ళకి అది కంటగింపు అయ్యేలోగానే అతను పార్టీకి విరాళాలివ్వడంతో ఎక్కువ విమర్శలకి అతను గురికావలసిన అవసరం లేకపోయింది. పైగా, ఆ విరాళాలు సంవత్సరానికి ఏ ఒకసారో కాక, నెలవారీ వస్తుండేసరికి పార్టీ పెద్దలకి ఆనందంగానూ, బాగా గుర్తుగానూ వుండేది. పెద్దల ఆనందమే సభ్యుల సంతోషం కావడం వల్ల సుందరయ్య వ్యాపారానికేమీ అడ్డంకులు రాలేదు.

మొదటిసారి అతను పార్టీ విమర్శను ఎదుర్కోవలసివచ్చింది అతని తల్లి పోయినప్పుడు. తండ్రయితే, "నాకు కర్మలూ అవీ జరగడానికి వీల్లేదు" అని శాసించడంవల్ల పార్టీ నిబంధనలకు అనుగుణంగానే సుందరయ్య నడుచుకోగలిగాడు. పైగా, అది అతని దగ్గర తినడానికే డబ్బుల్లేక కటకట్లాడే సమయం. అందుకని, సుందరయ్య తల్లికూడా పెద్దగా ఏవీ అనలేక పోయింది. అదే, ఆవిడ పోయే సమయం వచ్చేసరికి సుందరయ్య వ్యాపారం బాగానే నడుస్తోంది. అందుకే ఆవిడ, "నాకు ఆచారం ప్రకారం కర్మకాండలు చేయించాల్సిందే" అని శాసించింది. ఇది పార్టీ నిబంధనలకి విరుద్ధం కాబట్టి సుందరయ్య పార్టీకి రాజీనామా చేస్తానన్నాడు. పార్టీ ఆదాయం ఎక్కణ్ణుంచి వస్తుందో పెద్దలకు తెలుసు కనుక, వాళ్ళు రాముని జన్మభూమి అయిన దేశంలో తల్లి ఆజ్ఞ పాటించడం

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

తాడికొండ కె. శివకుమారశర్మ

# శ్రీ వేదుల జగన్నాథరావు
# శ్రీమతి వేదుల రాజ్యలక్ష్మి
# స్మారక
# దీపావళి కథల పోటీ



శ్రీ వేదుల జగన్నాథరావు
(1924 - 1992)

**ఆం**ధ్రా యూనివర్సిటీ నుండి న్యాయవాది పట్టా తీసుకున్నారు. విజయనగరంలో లా ప్రాక్టీసు చేస్తూనే, రంగస్థలం మీద మక్కువ పెంచుకున్నారు. అనేక నాటకాలు వేస్తూ, వేయిస్తూ మిక్కిలి కృషి చేశారు. రాఘవ నాటకోత్సవాల పేరిట నాటక పోటీలు కూడా నిర్వహించారు. ఎక్కడెక్కడి నాటక సమాజాల వారికీ అవకాశం కల్పించడం, నూతన కళాకారులను వెలుగులోకి తీసుకురావడం ఆనవాయితీ ఆయనకి. జె.వి.సోమయాజులు, రమణమూర్తి మొదలైన వారితో కలిసి 'కన్యాశుల్కం' నాటకాన్ని ఎన్నోసార్లు ప్రదర్శించడమే కాకుండా తాను స్వయంగా అగ్నిహోత్రావధాన్లు పాత్రను పోషించారు.

తెలుగు సాహిత్యం – ముఖ్యంగా పద్య సాహిత్యం – అంటే ఎంతో ఇష్టం.

నాటకరంగం నుండి క్రమేణా కార్మిక సంఘాల వైపు జరిగి ట్రేడ్ యూనియన్ ఉద్యమాలలో ముఖ్యపాత్ర వహించారు. ఆ ఉద్యమాల్లోకి రాజకీయాలు ప్రవేశించడంతో విసిగి తనదైన న్యాయవాద వృత్తిలోకి మళ్ళీ ప్రవేశించారు.

హైదరాబాదుకు నివాసం మార్చి హైకోర్టులో న్యాయవాదిగా కొనసాగారు. తనదైన విలక్షణమైన పద్ధతిలో వాదిస్తూ క్రమంగా కోర్టులో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు.

ఒక రెండున్నర దశాబ్దాల పరిశ్రమలో ఎన్నో లా పుస్తకాలను వ్రాశారు.

కొంతకాలం సిక్కిం హైకోర్టులో అడ్వకేట్ జనరల్‌గా ఉండి తర్వాత సుప్రీంకోర్టులో న్యాయవాద వృత్తిని కొనసాగించారు.

తన సమకాలీనులైన హైకోర్టు న్యాయవాదుల్లో ఎన్నదగిన వ్యక్తిగా గుర్తించబడ్డారు.

జనవరి 10, 1992న పరమపదించారు.



శ్రీమతి వేదుల రాజ్యలక్ష్మి

సాధారణ గృహిణి. మొదటి నుండి మధ్యతరగతి వ్యక్తి. భర్త, పిల్లలు, ఇంటి నిర్వహణలే లోకంగా తుదివరకూ జీవించారు.

ఆగస్టు 31, 2009 నాడు పరమపదించారు.

❖ ❖ ❖

మా తల్లిదండ్రులను స్మరించుకుంటూ ఈ కథల పోటీలో విజేతలైన కథకులను అభినందిస్తూ బహుమతులను అందజేస్తున్నాను.

**– వేదుల శ్రీనివాస్** (అడ్వకేటు)

# దీపావళి కథల పోటీ ఫలితాలు

నిర్దేశించుకున్న కొలమానం ప్రకారం పోటీకి అందిన కథలను పరిశీలించి న్యాయనిర్ణేతల సూచనలకు అనుగుణంగా బహుమతులను నిర్ణయించడం జరిగింది. అలాగే 20 కథలను సాధారణ ప్రచురణకు ఎంపిక చేయడం జరిగింది. ఆ కథలను వీలునుబట్టి ప్రచురించడం జరుగుతుంది.

## బహుమతి పొందిన కథలు - కథకులు

ప్రథమ బహుమతి : రు 3000/-

*గంధపు చెక్కలు :: శిరంశెట్టి కాంతారావు (పాత పాల్వంచ)*

ద్వితీమ బహుమతి : రు 2000/-

*బంగారు పిచ్చుక :: సత్యాజీ (రాజమండ్రి)*

తృతీయ బహుమతి : రు 1000/-

*ఈ తాళి చాలు :: చెన్నా రామమూర్తి (అనంతపురం)*

## బహుమతి పొందిన కథకులకు అభినందనలు!

*ఈ పోటీలో పాల్గొని విజయవంతం చేసిన కథకులందరికీ కృతజ్ఞతలు!*

**సాధారణ ప్రచురణకు అంగీకరించిన కథలు**

❖ ఆపద – సంపద
– వియోగి (మహబూబ్‌నగర్)

❖ గురుగులు
– కొఠారి వాణీచలపతిరావు (హైదరాబాదు)

❖. ఎకనామిక్సూ! – ఏమిటాలుక్సూ!...
– మంత్రవాది మహేశ్వర్ (హైదరాబాదు)

❖ ఆత్మబంధువు
– టి.ఎస్.ఎ.కృష్ణమూర్తి (మదనపల్లి)

❖ హెమ్లాక్ రాంక్స్
– ఎ. పుష్పాంజలి (మదనపల్లి)

❖ సంప్రోక్షణ
– మధూచక్రవర్తి (విశాఖపట్నం)

❖ సన్నద్ధం
– సీతాసత్య (మినుములూరు)

❖ జీవన్మృతుడు
– ఆనందరావ్ పట్నాయక్ (రాయగడ)

❖ మా తోట
– కొత్తింటి సునంద (నార్కేట్‌పల్లి)

❖ చంద్రముఖి
– పారుపూడి వెంకట సత్యనారాయణ (విశాఖపట్నం)

❖ భూదేవతమ్మ
– అరిపిరాల సత్యప్రసాద్ (హైదరాబాదు)

❖ అమ్మ! అమెరికా పిల్లలూ!
– కల్లూరి శ్యామల (న్యూ ఢిల్లీ)

❖ ఊతం
– కాకాని చక్రపాణి (సికింద్రాబాదు)

❖ మొక్కుబడి
– పి.వి.శేషారత్నం (హైదరాబాదు)

❖ చెమ్మగిల్లిన నేల
– యం. రమేష్‌కుమార్ (నెల్లిమర్ల)

❖ గ్రహణం
– పాండ్రంకి సుబ్రమణి (హైదరాబాదు)

❖. మహా యన
– శ్రీఉదయిని (హైదరాబాదు)

❖ వదలని గతం
– చావా శివకోటి (మామిళ్ళగూడెం)

❖ జనరంజని
– వసుంధర (హైదరాబాదు)

❖ టార్గెట్
– వై. రుక్మిణీదేవి (సికింద్రాబాదు)

*దీపావళి కథల పోటీలో ప్రథమ బహుమతి (₹ 3000/-) పొందిన కథ*

# గంధప్పు చెక్కలు

చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉరుములు, మెరుపులతో ఆకాల వర్షానికి సిద్ధమవుతున్న ఆకాశంలా అంతా గడబిడగా ఉంది.

బెడ్ మీద పడుకోబెట్టిన పులుగమ్మ వళ్ళంతా బొబ్బలతో పెద్ద పక్షిలా మూలుగుతూ గిల, గిలా కొట్టుకుంటుంది.

ఆమెను పరీక్షించిన డాక్టర్ ఆమెకేదో మందు రియాక్షన్ యిచ్చి నట్టుగా గ్రహించి పులుగమ్మ భర్త బోడన్నను దగ్గరకు పిలిచి “ఈవిడ ఏం గోలీలు మింగిందో తెలుసా?” అతని దగ్గర నుండి వస్తున్న సారా వాసనను భరిస్తూ అడిగాడు.

“ఏంగోలో? ఏంపాడో సారూ! మొన్న ఐదరబాదు పొయ్యొచ్చిన కాన్నించి ఒకటే జరం, నరాలు గుంజుడు, ఇట్ల వొల్లంత బొబ్బలు” - అసలు విషయం చెప్పాలా? వద్దా? అన్నట్టు సంశయంగా ఒక్కోమాటా పొడిపొడిగా చెప్పుకొచ్చాడు బోడన్న.

ఆ మాటలతో ఏదో అనుమానం వచ్చిన డాక్టర్, “ఎవరు తీసుకెళ్ళారు?” అంటూ గుచ్చి, గుచ్చి అడిగాడు.

“కొమురమ్మ” - కుడి భుజం మీంచి తువ్వాలను ఎడమ భుజం మీదికి మార్చుకుంటూ చెప్పాడు బోడన్న.

భోడన్నకు నలభై ఏండ్లుంటాయి. తాగీ, తాగీ మనిషి అంతా నీరుపట్టి గోదురుకప్ప మాదిరిగా కన్పిస్తున్నాడు. చొక్కాలేని నల్లటి వంటి మీద గళ్ళ లుంగి, భుజం మీద తెల్ల తువ్వాల మాసిపోయి ఉన్నాయి. కళ్ళు రెండూ... ఎర్రగా పండి విచ్చుకున్న చీమచింత గుబ్బల్లా మెరుస్తున్నాయి. ముడతలు దేరిన శరీరంతో మొత్తం మీద నిట్టాడు విరిగిన చుట్టు గుడిశ మాదిరిగా వంగిపోయి కన్పిస్తున్నాడు.

బోడన్న చెప్పిన ఆ కొద్ది మాటలతోనే విషయమంతా అవగాహన చేసుకున్న డాక్టర్ ‘మొన్నటి దాకా సర్వికల్ క్యాన్సర్ వ్యాక్సిన్ గొడవతో అట్టుడికి పోయిన ఏజెన్సీ ఇంకా పూర్తిగా చల్లారక ముందే మళ్ళీ ఈ గొడవ మొదలయ్యింది. చివరికి ఇదెటు దారి తీస్తుందో? ఎవరి పీకల మీద కొస్తుందో? ఇప్పటి దాకా చూచాయగా వినడమే తప్ప అసలు వాస్తవమేంటో, అక్కడేం జరిగుతుందో చెప్పిన వాళ్ళే లేరు. ఈ రోజుకి కొంత విషయం బయట కొచ్చింది.

‘ఆ ఫార్మాస్యుటికల్ లాబ్ వాళ్ళ కళ్లు పాపం ఈ మారుమూల బతుకుతున్న గిరిజనుల మీద పడ్డాయెందుకోమరి? అసలే వీళ్ళను ఏవేవో అభివృద్ధి పథకాల పేరు చెప్పి అడవిలో నుండి నాగరిక జనారణ్యంలోకి బలవంతాన గుంజుకొచ్చి వదిలేస్తున్న ప్రభుత్వాలు ఒకపక్క, స్వచ్ఛంద సంస్థల, బహుళ జాతి కంపెనీలు మరో పక్క వీళ్ళ బతుకులతో ఆడుకుంటున్నది చాలదన్నట్టు ఇప్పుడీ ఔషధ కంపెనీలొకటొచ్చి పడ్డాయి.

‘ప్రయోగశాలల్లో జంతువుల మీద చేయాల్సిన ఔషధ పరీక్షలను వీళ్ళ పేదరికాన్ని విద్యాలేమినీ ఆసరాగా చేసుకుని, డబ్బును ఆ జంతువులకన్నా హీనంగా ప్రయోగ శాలలకు తీసుకుపోయి వాడు కుంటున్నారు’ అనుకుంటూ ఆలోచనల్లో మునిగిపోయాడు.

“సారూ! ఈ పులుగమ్మతో పాటు మేంగూడ ఐదరబాదు పొయ్యి నెత్తురిచ్చొచ్చినం. అప్పట్నుంచి మా వొల్లు, వొల్లు తీరుగుండట్లే... నరాలు జువ్వున గుంజుకొస్తున్నై. కండ్ల సూపు కూడా మందగి స్తాంది” - పులుగమ్మ సమాచారం విన్న మిగిలిన గిరిజనులంతా బెంబేలెత్తిపోతూ... ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పరుగెత్తుకొచ్చి డాక్టర్‌తో మొరపెట్టుకోవడంతో ఆలోచనల్లో నుండి తేరుకున్న డాక్టర్, “మీరంతా వెళ్ళొచ్చారా?!” కళ్ళు విప్పారుస్తూ అడిగాడు ఆశ్చర్యంగా.

ఇంతలో...

బెడ్ మీద బాధలతో మెలికలు తిరుగుతూ పడిఉన్న పులుగమ్మ ఒక్కసారిగా ‘బొళ్ళు’మంటూ రక్తం వాంతి చేసుకుంది.

హైదరాబాద్ వెళ్ళి వచ్చిన వాళ్ళంతా ఆ దృశ్యాన్ని చూసి బెదిరి పోతూ ‘బావురు’ మంటూ పెద్దగా ఏడుపుకు లంకించు కున్నారు.

❖ ❖ ❖

పులుగమ్మకు ముప్పైనాలుగేండ్లు. మనిషి ఎర్రగా, బక్కపల్చగా గుండ్రటి ముఖంతో చిన్నచిన్న కళ్ళతో, కొంచం సంద పళ్ళతో, నల్లటి కురుచ జుట్టుతో వడలిపోయిన కలువ తూండులా కన్పిస్తుంది

.(మిగతా భాగం పత్రికలో చదవండి)

శిరంశెట్టి కాంతారావు

*దీపావళి కథల పోటీలో ద్వితీయ బహుమతి (₹ 2000/-) పొందిన కథ*

# బంగారు పిచ్చుక

సత్యాజీ

ఆకాశంలో మేఘాలు యుద్ధ సైనికుల్లా పరుగులు తీస్తున్నాయి. కాకులు కావు కావు మంటూ చెట్లపైకి చేరుతున్నాయి. వాతావరణమంతా గడబిడగా ఉంది. ఇంకా మధ్యాహ్నమే కాలేదు కానీ, కాసేపట్లో చీకటి పడిపోతున్నట్టుగా ఉంది.

తన మనసులోని ఆవేదనకీ, ఆందోళనకీ వాతావరణం అద్దం పడుతున్నట్టుగా ఉంది నారాయణకు. ఇందాకటి నుంచి కూర్చున్నవాడు కూర్చున్నట్టుగానే ఉన్నాడు. అద్దరి రాయిపై రెండు కాళ్లూ పెట్టుకొని గొంతుగ్గా కూర్చున్నాడు. ఒక వేపున నేలను ఆనుకొని ఉన్న ములగర్ర ఊతంగా ఉంది. ఆలోచనలు పొలం చుట్టూ తిరుగుతున్నాయి. తెరలుతెరలుగా ఒకదానివెంట ఒకటి కదులుతున్నాయి. ఎవరో తరుముకొస్తుంటే పారిపోతున్నట్టుగా దాదాపు జీవితమంతా గడిచిపోయింది. పరిగెత్తడం సాధ్యం కాని ఈ వయసులోనూ ఉపద్రవం ముంచుకొస్తోంది. ఇంకాసేపట్లో భూస్వాధీనానికి అధికారులు అంగబలంతో సహా తరలివస్తారు. అడిగేదెవ్వరు? అడ్డుకునేదెవ్వరు? అడిగితే మాత్రం ఆగి ఆలోచించే పరిస్థితి ఉందా? ఉంటే తానింతవరకూ వచ్చి ఉండేవాడా?

ఎక్కడో ఉరిమిన శబ్దం. ఎవరో తరుముకొస్తున్నట్టు చినుకులు టపటపా రాలడం మొదలెట్టాయి. ఉరుము శబ్దానికి కాబోలు, కళ్లంలోని కోడెగిత్త కన్నె తెంచుకొని మొక్కజొన్న చేలోకి ఉరికింది. దాని ధాటికి కిచకిచమంటూ అరవడం మొదలెట్టింది చిన్న పక్షి. నారాయణ గిరుక్కున తిరిగి చూశాడు. అది హడావిడిగా ఎగురుతోంది. గిత్త చుట్టూ ప్రదక్షిణ చేస్తోంది. అరె... బంగారు పిచ్చుక! ఎన్నాళ్లయింది చూసి! నారాయణ కళ్లల్లో వెలుగొచ్చింది. అనుకోకుండా ఆత్మీయ స్నేహితుడు కనపడినట్టు అనిపించింది. నెమ్మదిగా చేలోకి దిగి, గిత్తని ఒడుపుగా పట్టుకొని, పాకలో కట్టేసి మళ్లీ అక్కడికి వచ్చాడు.

మొక్కజొన్న తోటలోకి నెమ్మదిగా దిగాడు. మొక్కమొక్కనూ నెమ్మదిగా ఒత్తిగిల్లిస్తూ పరిశీలనగా చూశాడు. జొన్న రేకులు ఒక్కటొక్కటిగా విడదీస్తూ వెతికాడు. ఊహించినట్టుగానే – జొన్న రేకులను దగ్గరగా చేర్చి... సన్నని అల్లికతో ముడివేసి... చిన్ని గూడు కనిపించింది. దానిలో నలుపు, గోధుమ రంగు మచ్చలున్న రెండు గుడ్లు కనిపించాయి. పిచ్చుక లేదు. ఆహారం కోసం వెళ్లి ఉంటుంది.

❖ ❖ ❖

బంగారు పిచ్చుకను తొలిసారిగా చూసిన రోజులు గుర్తుకొచ్చాయి. పుట్టి పెరిగిన ఊరు గుర్తొచ్చింది.

విరగ్గాచిన జొన్నచేలూ, వాటిని పెనవేసుకు పెరిగిన బొబ్బర చేలూ గుర్తుకొచ్చాయి. ఆ రోజు సాయంకాలం బడి నుంచి వచ్చీరాగానే నాన్నకు కేరేజిలో వేడి గంజి పట్టుకొని చేలోకి వెళ్లాడు. నాన్నకు కేరేజి ఇచ్చేసి, బొబ్బర కాయల కోసం జొన్నచేలో దిగబడ్డాడు. పక్కనుంచే ఏదో హఠాత్తుగా ఎగిరిపోయిన శబ్దం వినిపించింది. అటువైపు చూస్తే జొన్న రేకులను కలగలిపి అల్లిన చిన్న గూడు. ఆ గూట్లో ఆబగా నోరు తెరుస్తూ రెండు చిన్ని ప్రాణులు. తొలుత కించిత్తు భయం, తరువాత ఆశ్చర్యమూ కలిగాయి. నెమ్మదిగా ముందుకెళ్లి దగ్గరగా చూశాడు. అవి బంగారు పిచ్చుక పిల్లలు. ఒళ్లంతా నోరు చేసుకొని ఆవురావుర మంటున్నాయి. ఇందాక ఎగిరిపోయింది వీటి తల్లన్నమాట! అది కిచకిచమని అరుస్తూ ఆ దగ్గర్లోనే తచ్చాడుతోంది. పిచ్చిక గూటినీ, పిల్లలనూ చూడడం నారాయణకి చాలా సంతోషం వేసింది. పరుగున వెళ్లి మంచెపై ఉన్న నాన్నకి చెప్పాడు. ఇంటికెళ్లి అమ్మకు చెప్పాడు. స్నేహితులకు చెప్పాడు. బడి విడిచిపెట్టగానే చేలోకి రావడం, పిచ్చుక పిల్లలను చూడడం దినచర్య అయిపోయింది!

పాలికాపు వెంకన్నని అడిగి ఓ చిన్ని పంజరంలాంటి వెదురుబుట్ట అల్లించుకున్నాడు. కొంచెం పెద్దవి అయ్యాక పిచ్చుక పిల్లలను అందులో పెట్టి పెంచాలన్నది ఆలోచన. ఆ విషయం తెలిసి,

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

*దీపావళి కథల పోటీలో తృతీయ బహుమతి (₹ 1000/-) పొందిన కథ*

# ఈ తాళి చాలు

దీక్షగా, ఏకాగ్రతగా మగ్గం నేస్తున్నాడు గంగాధరం.

అందమైన నగిషీలు, చెమ్కీలు, బుటాలను అట్టే చీరపైన దించేస్తుంటాడు. 'ఆ రంగుల కల జీవితానికి ఎందుకు రాదో మరి–' అని సందేహిస్తుంటాడు. నేస్తున్న చీర సాయంకాలానికి తయారవ్వాలి. సాహుకారు ఆ చెమ్కీలను చూసి నాలుగు రూపాయలు ఎక్కువ ఇస్తాడు. పొదుపు చేస్తున్న డబ్బుకు ఇంకాస్త కూడినట్లుంటుంది. ఇలా ఇంకా మూడు మాసాలు దీక్షగా చేస్తే తన భార్య రంగమ్మకు తాళిబొట్టు సరుటు తీసుకురావచ్చు. ఆమెను తృప్తిపెట్టవచ్చు. 'దాని తృప్తి ముందు, నా కష్టమేపాటిది' అనుకుం టాడు. అందుకే పట్టువదలని దీక్షతో నేస్తున్నాడు గంగాధరం.

పోస్ట్‌మన్ ఉత్తరాన్నిచ్చి వెళ్ళిపోయాడు.

రంగమ్మ దాన్ని తెచ్చి గంగాధరానికిచ్చి పక్కనే కూర్చుంది. విషయం తెలుసుకోవాలన్న ఆసక్తితో.... 'చదువు' అంది.

ప్రియమైన అన్నగారికి,

చెల్లెలు రమణమ్మ వ్రాయు లేఖ. మేము క్షేమం, మీరూ క్షేమమని తలుస్తాము. ముఖ్యంగా రాయదమేమంటే, నా ఒడి నింపక మూడేళ్ళు దాటుతోంది. రేపు నెల చివరికి పూర్తవుతుంది. మీ బావగారు నన్ను ఎగతాళిచేసి ప్రాణం తీస్తున్నారు. 'నీకు ఏ ముక్కూ మొగం లేదు. పండగో పబ్బమో వచ్చినా పిలుపు లేదు. ఏండ్లు దాటిపోతున్నా చీరబట్టకు గతిలేదు.. ఏమి బతుకే నీ బతుకు', అంటూ చిన్నబుచ్చుతున్నారు. అందుకే ఆయనకు తెలీకుండా ఈ ఉత్తరం రాస్తున్నాను. ఒకవేళ మీకు రెండు చీరలు పెట్టే స్థోమత లేకుంటే ఒక చీరకు నేనే డబ్బు పెట్టుకుంటాను. ఈ విషయం మీ బావకు తెలియకుండా ఉంచుదాం... ఈ లేఖ అందిన వెంటనే – నన్ను ఒడి నింపుకోవటానికి పలానా తారీఖున రమ్మన్నట్లు మీ బావగారికి వెంటనే లేఖ రాయాల్సిందిగా కోరుచున్నాను. వదినెగారిని, పిల్లవాండ్లను అడిగినట్లు తెలిపేది.

ఇట్లు

నీ చెల్లెలు

రమణమ్మ.

చెన్నా రామమూర్తి

లేఖ చదవటం ముగించిన గంగాధరం మళ్ళీ నేతలో మునిగిపోయాడు. రంగమ్మ అతనివైపే చూస్తూ కూర్చుంది. ఆ కష్టమైన పనికి ఉక్క తోడై వీపంతా చెమటతో తడుస్తోంది. రంగమ్మ పైట కొంగుతో తుడుస్తోంది.

"ఈ పాటి ఆనందం ఎప్పుడూ ఉండేదే" అన్నాడు. రంగమ్మ చిన్నగా నవ్వి ఎడమ భుజంపై గిల్లింది. సర్దుకొని ఆమె వైపు చూశాడు.

'ఏం చేయాలనుకుంటున్నావు..?' అన్నట్లున్నాయామె కళ్ళు. మళ్ళీ నేతలో మునిగిపోయాడు గంగాధరం. ఏమీ పట్టనట్లు. కాసేపు అలాగే కూర్చొని లేచిపోయింది రంగమ్మ. నేతలో ఒరవడిని పెంచి అద్భుతమైన నెమలి పించాల్ని చీరపైన దించేస్తున్నాడు.

గంగధరం తండ్రి ఈశ్వరయ్య. మగ్గం నేయటంలో అందెవేసిన చెయ్యి ఆయనది. ఆ చుట్టు పక్కల ఊర్లలో ఆయన నేసిన చీరలంటే వేడిరొట్టెల్లా అమ్ముడయ్యేవి. ముగ్గురు కూతుళ్ళ తర్వాత గంగాధరం జన్మించాడు. ఆయన కాలమయ్యేనాటికి ఇద్దరు కూతుళ్ళకు పెళ్ళయింది.

ఇక చిన్నమ్మాయి, గంగాధరం మిగిలారు. ఇంటి భారం గంగాధరానిదే. కష్టపడి పనిచేసి ఇద్దరి పెండ్లిండ్లు ఒకేసారి నిశ్చయించుకొని ముగించేశాడు. కార్యక్రమాలన్నీ ముగిసేనాటికి పదిముంతల బియ్యం. కాసింత చింతపండు, మిరపకాలు, కొన్ని కందిబేడలు, అవీఇవీ తప్ప రూకలు ఏమీ లేవు.

రంగమ్మ బంగారం లాంటి ఆవిడ. అన్నింటా చూసుకొని నడుచుకునే తత్వాన్ని ఆరగించుకున్న మనిషి ఆమె. ఇద్దరు సంతానం. బిడ్డ, కొడుకు. బిడ్డ ఎనిమిదో తరగతి చాలించి రెండేళ్ళయింది. కొడుకు చదువుకొనసాగిస్తున్నాడు. బిడ్డ చదువుతానని కన్నీళ్ళు పెట్టింది పాపం. స్థోమత వెక్కిరించింది. చదివించే శక్తి లేదంటే తనను తానే కించపరచు కున్నట్లు ఉంటుందని, "చదివి నువ్వేం రాజ్యమేలాల్నా లేయే తిక్కదానా..–" అన్నాడు. 'అయితే వాడు గనా రాజ్యమేలుతాడా ఏంది?' అంది కొడుకు వైపు చూపిస్తూ బిడ్డ సుభాషిణి. పేదరికానికి సరస్వతి దూరమయ్యింది. సుభాషిణి నూలు

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

కథాపీఠం

# ఎండమావులు

పదిమందితో చావు పెళ్లితో సమానం. మన పల్లెసీమల్లో రైతు కుటుంబాల్లో పెళ్లిళ్లే పెళ్లిళ్లు! – వసుంధర

సంతోషంతో ఉబ్బి తబ్బిబ్బై పోసాగింది ఆమె.

భర్త ప్రయోజకత్వంతో మురిసిపోయిన ఆమె మొగని ముఖంపై చూపుని నిలిపింది. అర్ధాంగి ముఖంలోని ఆనందపు కాంతులను చూసిన అతను, రెట్టింపు ఉత్సాహంతో ఆ మాటలు మళ్ళీ అన్నాడు ...మేధావిలా ఫోజు పెడుతూ.

"ఈ దెబ్బతో మన దశ తిరిగిందనుకో...ప్రతి ఏటా పుచ్చతోట పెట్టకుంటే మనం ఎప్పుడో బాగుపడేవాళ్ళం....నీయవ్వ...ఆ దిక్కు మాలిన వడ్ల పంట. దానితో ఒక గోస కాదు....వరి కర్రలు కోసుడు ....పంజ కట్టలు కట్టుడు...కల్లం చేసుడు...అందులోకి పంజ కట్టలు మోసుడు...ఎడ్లతో గడ్డి తొక్కించుడు...తొక్కిన గడ్డి పనలు పనలుగా తీసుడు...గడ్డి తియ్యంగ తియ్యంగ ఎక్కడో అడుగున ఇన్ని వడ్లగింజలు తేల్తయి...బావి తవ్వంగ తవ్వంగ అడుగున నీళ్ళ జల కనబడ్డట్టు.....నీయవ్వ...పెద్ద రామాయణం....పుచ్చపంటకు ఈ సాకిరీ ఏంలేదు.... ఇటు కాయలు తెంచుడు...అటు అమ్ముడు... గంతే – ఎంత సుకం..."

మాటల్లో పరవశత్వం. ఆత్మవిశ్వాసం. అతి విశ్వాసం.

ఆనందం పట్టలేక నిటారుగా నిలబడి, మూడు మూళ్ళ జరీ అంచు పంచెను తలపాగా చుట్టి దాని అంచును నెమలి పింఛంలా తిప్పి నొసటిపై భాగాన నిలిపాడు – రాజు కిరీటంలా...

"యాల, పొద్దుగాల్నే అమ్ముకొని ఇల్లు సేరదాం....జల్దీ కానివ్వు...బండెక్కు.."

"ఎండలు పాడుగాను...ఈ యాడాది మరీ...ఎన్ని మంచినీలు తాగినా ఎటుబోతన్నయో...ఒక్కటే అగర్త – (వేడి)" అంటూ బండిపైకెక్కి పుచ్చకాయలపై కూర్చుంది మల్లమ్మ.

బండి కదిలి ఊరు దాటి, పొలిమేర్లలోకి చేరింది.

పొలిమేర్లలో సూర్యుడు...వెనుతిరిగి చూడని మిలిటరీ ఆఫీసర్‌లా పైపైకి పోతున్నాడు. నాల్గు బారల పొద్దు...అప్పుడే ఎండ చిటచిట.

పొలిమేర్ల నుండి గుట్టల వరకూ పరచుకున్న భూదేవి.

వాన చినుకు కోసం తపించిపోతూన్న పుడమితల్లి ఆకాశం వంక ఆశగా చూస్తోంది – భర్త ప్రేమానురాగాలకు తపించి పోతూన్న ఇల్లాలిలా....గ్రీష్మఋతువు కావటం వలన రేగడి భూములన్నీ ఇంతింత లోతున నెర్రెలు కొట్టినయి.

నెర్రెలను తప్పించుకొని నడుస్తూన్న బండి – దుమ్ము రేపుతున్న ఎడ్ల గిట్టలు. ఎడ్లను అదిలిస్తున్న చోదకుని కేకలు. కేకలకు భయపడిన పాదరహిత ప్రాణులు – పాములు నెర్రె కలుగుల్లోకి ఉరకసాగాయి. మనిషి రాకడను పసికట్టిన చతుష్పాద ప్రాణులు – తమ చిన్న చిన్న పాదాలతో ఉరుకుతున్నాయి – తొండలు, ముంగిసలు, ఉడుతలు.

"తెల్లతాసు(త్రాచుపాము)ను సూడవే. ఇటు....ఇటు....నీయవ్వ – వెండి వడ్డాణంలాగ – తళతళ మెరుస్తోంది...."

"మనల్ని సూసి భయపడ్డటుంది..." – దానివంక చూస్తూ అంది మల్లమ్మ.

"మనిషిని సూత్తే – తోటి మనిషికే భయం...నోరు వాయి లేని జీవులు అవి...పాపం, ఆటి జాగర్తలో అవి ఉంటయి...మనిసికి దూరంగా..."

బండి మలుపు తిరిగి – మట్టిరోడ్డుపై కొచ్చింది.

మలుపులో సర్కార్ తుమ్మలు – పిచ్చి తుమ్మచెట్లు – నీళ్ళూ నిప్పులూ లేకపోయినా, అన్ని కాలాల్లో పచ్చగా ఉండే పిచ్చితుమ్మలు – జడలు జడలుగా వేలాడుతున్న వాటి కొమ్మలు వారిపైకి వ్యాపించాయి. ఆ కొమ్మల నిండా పదునైన బాకుల్లాంటి ముళ్ళు.

"తలవొంచుకోవే...నీయవ్వ...ముల్లు గుచ్చిందంటే ఇంజిషన్ చేయించుకోవాలి....బద్మాష్ ముళ్ళు."

కొమ్మలు దాటేవరకు తల వంచుకొని పైకి చూసింది.

మట్టిడొంకపై నుండి కంకర రోడ్డుపై కొచ్చింది బండి.

రోడ్డుకు ఇరువైపులా మంచితుమ్మలు నల్ల తుమ్మలు. శిశిరంలో ఆకులు రాల్చుకుని దాహం దాహం అంటూ ఆకాశం వైపు చూస్తున్న నల్ల తుమ్మలు. వాటి మధ్యన మేతకొరకు తచ్చాడుతూన్న మేకలు, గొర్రెలు – వాటికి ఎడంగా, గడ్డీ–గాదం వెతుక్కుంటూ బర్రెల మంద. పక్కటెముకలు ఊగించుకుంటూ నేలను స్పృశిస్తూ నడుస్తున్నాయి.

"పిచ్చి మేకలు...ఈ దిక్కుమాలిన తుమ్మలో ఏముందంట?...ఒక పువ్వూ లేదు..పూతా లేదు...దయ్యాల్లా నల్లగ నిలబడినయి" మల్లమ్మ వ్యాఖ్యానించింది.

"మల్లవ్వా....గట్టనకే!...మంచిగ మాట్లాడు....కాపోల్లం మనం.

**తాడిగిరి పోతరాజు**

# స్మృతి



**శ్రీసుభా** (అను)
**యస్.వి.యస్.సుబ్బారావు**
(11-11-1938 :: 23-11-2008)

**శ్రీసుభా**గా మిత్రులకీ, సాహితీ ప్రియులకీ తెలిసిన ఎస్.వి. సుబ్బారావు 73 సంవత్సరాల క్రితం పుట్టింది తూర్పు గోదావరి జిల్లా రామచంద్రాపురంలో. చదివింది బి.కాం., పి.జి. డిప్లొమా ఇన్ మెటీరియల్ మేనేజ్‌మెంట్. ఉయ్యూరు, విజయవాడలలో గవర్నమెంట్ పాలిటెక్నిక్‌లలోనూ, 1964 నుండి ఐ.డి.పి.యల్‌లోనూ ఉద్యోగం చేసి 1993లో స్టోర్స్ ఎగ్జిక్యూటివ్‌గా రిటైరయ్యారు. 180 దాకా కథలు, 13 నవలలు, 3 నాటికలు రాశారు. ఇవిగాక పత్రికల్లో – 'మట్కా కథలు', 'పాన్ సుపారీ', 'ఎలక్షన్ కథలు', 'సిరాక్షరాలు' అంటూ కాలమ్స్ రాశారు. ఆయనకు పేరు తెచ్చిన ఎన్నో కథల్లో మచ్చుకు కొన్ని – 'పుష్పరాగం', 'నాలుగో మజిలీ', 'ఆకుపచ్చని ఆదర్శం'. ఇవిగాక ఆంధ్రజ్యోతిలో 'నవలోకం' అనే నవలకు 1971లో ప్రథమ బహుమతి లభించింది. ఆయన స్వయంగా నాటకాలు వ్రాయటమే గాకుండా, నాటక ప్రదర్శనల్లో ఎంతో ఉత్సాహాన్ని చూపించేవారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంవారు 'శ్రీసుభా సృజనాత్మక సాహిత్యం – ఒక పరిశీలన' అనే సిద్ధాంత వ్యాసానికి పిహెచ్.డి. పట్టా ప్రదానం చేశారు. ఆయన మీద అరవిందుల బోధనల ప్రభావం వున్నది. మనిషి ఆలోచనా పరిధిని విస్తృతం చేయటమే శ్రీసుభా సృజనాత్మక రచనలలోని ఆంతర్యంగా చెప్పవచ్చు.

శ్రీసుభా మంచి మనిషి, సాధుస్వభావి. మిత్రులంటే చాలా అభిమానం. మృదుభాషి. ఆయన వ్రాసిన చాలా కథల్లో నుంచి కొద్ది కథలను ఎన్నుకొని 2009లో ఓ సంపుటిగా తీసుకురావటం జరిగింది.

ఆయన స్మృత్యర్థం ఈ కథాపురస్కారం!

– శ్రీసుభా మిత్రమండలి

**గమనిక :: యాది** – *గత సంచికలో చిన్న సాంకేతికపరమైన లోపం కారణంగా 87వ పేజీలో చివర ఈ క్రింది పంక్తులు అచ్చు కాలేదు. కలుపుకొని చదువుకోవలసిందిగా మనవి :*

*'కాటుక కంటినీరు చనుకట్టు పయిన్ పడ ఏల ఏడ్చెదో కైటభ దైత్య మర్దనుని గాదిలి కోడల! ఓ మదంబ! ఓ హాటక గర్భు రాణి!"* అని ఓదార్చగానే, సరస్వతీదేవి పోతనగారిని దీవించి, భాగవత కథ చక్కని చక్కెర తెలుగులో చెప్పమని ఆదేశించింది.

ఇది ఇలా ఉండగా, చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారి దగ్గిర చదువుకొని 'అస్మాదృశుండ లఘుస్వాదురసావతార ధిషణాహంకార సంభార

Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phones : 2707 1500 (0) 2707 7599 (R)
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044.
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020.